క్లుప్తంగా

98.48 శాతం పింఛన్ల పంపిణీ



కత్తి చిన్న నారాయణకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

ఉయ్యాలవాడ : వైఎస్సార్ పింఛన్ కానుక మండలంలో 98.48 శాతం పూర్తయ్యిందని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 4,005 పింఛన్లు ఉండగా ఇప్పటి వరకు 3,944 మంది లబ్ధిదారులకు పంపిణీ చేమని చెప్పారు.



వెల్లాల సంజీవరాయుడుకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు శ్రీనివాసులు

చాగలమర్రి: చిన్నవంగలి గ్రామానికి చెందిన వెల్లాల సంజీవరాయుడు వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన వలంటీర్ శ్రీనివాసులు అక్కడికే వెళ్లి బుధవారం వృద్ధాప్య పింఛన్ సొమ్ము అందజేశాడు.

భగవద్గీతతో పిల్లల్లో ఏకాగ్రత పెంపు



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): భగవద్గీత పిల్లల్లో ఏకాగ్రత, జ్ఞాపక శక్తిని పెంపొందింపజేస్తుందని బాలాజీ మర్చంట్ కమిటీ సభ్యులు కొత్తి కృష్ణమూర్తి, చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని చిన్నారులకు శ్రీమద్భగవద్గీత పోటీలను నిర్వహించారు. పోటీలకు 250 విద్యార్థులు పాల్గొన్నారన్నారు. మొదటి బహుమతి ఎం. షణ్ముఖశబరీష్ గెలుపొందాలరనాన్నరు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బాల రామాయణం పుస్తకాలు అందజేశారు. కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్‌లాల్, డాక్టర్ రవికృష్ణ, గెలివి సహదేవుడు, విజయ శంకర్, సుదాకర్‌రెడ్డి, గీతా భారతి, శిల్పా, లలిత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న విజయరావు

గోస్పాడు: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ రావు కోరారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంపాదిత సెలవుల మొత్తాన్ని వారి ఖాతాలో జమ చేయాలని, రానున్న ఎన్నికల్లో అనారోగ్య సమస్యలతోనున్న వారిని,బాలింతలు, గర్భిణులు, పదవీ విరమణకు దగ్గరగా ఉన్న వారికి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సురేష్, సుబ్బారాయుడు ఉన్నారు.

అంధులకు వస్త్రాల పంపిణీ



అంధులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

నంద్యాల (వ్యవసాయం): నంద్యాల జిల్లా విజువల్లీ చాలెంజ్‌డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ లూయిస్ అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ వారోత్సవాల్లో భాగంగా బుధవారం అంధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బ్రెయిలీ లిపిలో క్యాలెండర్లను సంఘం నాయకులు ఆవిష్కరించారు. దివ్యాంగ సంక్షేమయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, గురురాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి సౌజన్యంతో 50 మందికి నూతన వస్త్రాలు అందించారు. విజయ భాస్కర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, వీరేష్, దస్తగిరి, మంజుల, లింగస్వామి పాల్గొన్నారు.

ముగిసిన ఫారెస్ట్ అధికారుల క్రీడాపోటీలు



బహుతులు అందుకున్న క్రీడాకారులు

నంద్యాల(సిటీ): స్థానిక ఆర్జీఎం ఇంటర్నేషనల్ పాఠశాల మైదానంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బందిదికి నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షాట్‌పుట్, పరుగు పందెం తదితర పోటీల్లో నంద్యాల, ఆత్మకూరు, మార్కాపురం, గిద్దలూరు డివిజన్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. రసవత్తరంగా జరిగిన పోటీల్లో వాలీబాల్‌లో గిద్దలూరు డివిజన్, క్రికెట్, కబడ్డీ, టగ్‌ఆఫ్ వార్ పోటీల్లో మార్కాపురం డివిజన్, చెస్ ఉమెన్స్‌లో శివమ్మ, క్యారమ్స్ ఉమెన్ పోటీల్లో మధుప్రియాంక, క్యారమ్స్ మెన్ పోటీల్లో నాగేంద్రనాయక్ గెలిచారు. వారికి నంద్యాల డీడీ అనురాగ్ మీనా, అలన్ ఛాంగ్ బహుమతులు అందజేశారు.



ఆళ్లగడ్డలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



ఉయ్యాలవాడలో మండల స్థాయి పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ.



బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు.



దొర్నిపాడులో క్రికెట్ ఆడుతున్న చంద్రశేఖర్ రెడ్డి

క్రీడలతో ఆరోగ్యకర సమాజం



చాగలమర్రిలో గెలుపొందిన క్రికెట్ జట్టుతో అధికారులు, ప్రజాప్రతినిధులు



రుద్రవరంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ: ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలను నియోజకవర్గంలో బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. స్థానిక వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆళ్లగడ్డ అర్బన్, రూరల్ సచివాలయాల పరిధిలోని మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఎంపీడీఓ మహబూబ్ ఖాన్, తహసీల్దార్ హరినాథరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు

చాగలమర్రి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. ఇందుకు ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా.మహమ్మద్‌రఫీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల స్థాయి క్రీడా పోటీలకు మొత్తం 78 జట్లు అర్హత సాధించగా వాటిలో క్రికెట్ జట్లు 17, వాలీబాల్ జట్లు 12, కబడ్డీ జట్లు 16, బ్యాడ్మింటన్ జట్లు 15 పోటీల్లో నిలిచాయి. తొలి రోజు ఆయా క్రీడాంశాల్లో రెండు పోటీలు నిర్వహించారు. పోటీలను ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పీడీ దాదాపీర్ తెలిపారు. చింతలచెరువు గ్రామానికి క్రికెట్ జట్టు 10 ఓవర్లకు గాను 118 పరుగులు చేయగా, పెద్దబోధనం జట్టు 10 ఓవర్లకు కేవలం 89 పరుగులకే పరిమితమైంది. దీంతో చింతలచెరువు జట్టు గెలుపొందింది. వాలీబాల్ మ్యాచ్‌లో శెట్టివీడు, డి.వనిపెంట జట్లు తలపడగా 25–17 పాయింట్లతో డి.వనిపెంట జట్టు గెలుపొందింది, రెండో మ్యాచ్‌లో పెద్దవంగలి, గొడిగనూరు జట్లు తలపడగా 38–19 తేడాతో పెద్దవంగలి జట్టు గెలుపొందింది, బ్యాడ్మింటన్ చాగలమర్రి–4 ముత్యాలపాడు–2వ సచివాలయం జట్లు తలపడగా చాగలమర్రి జట్టు విజయం సాధించింది. 2వ మ్యాచ్‌లో పెద్దబోధనం, నేలంపాడు జట్లు పోటీపడగా పెద్దబోధనం జట్టు విజయం సాధించింది.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

ఉయ్యాలవాడ : క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని జెడ్పీటీసీ సభ్యులు కసాని పుణ్యలక్ష్మీదేవి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభించి మాట్లాడారు. మొదటి రోజు 11 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు పోటీపడ్డారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ గజ్జెల క్రిష్టారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, గగ్గెర వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు మేకల ఓబులేస్, ప్రసాద్, గురుప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు బుచ్చిబాబు, నరసింహులు, సంజీవ పాల్గొన్నారు.



గోవిందపల్లెలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ

దొర్నిపాడు: గెలుపే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర క్రీడలను ఆడాలని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. జెడ్పీటీసీ శకుంతల, వైఎస్సార్‌సీపీ మండల వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కొండాపురం ప్రెసిడెంట్ మాధవీలత, ఎంఈఓ రామచంద్రయ్య, ఫిజికల్ డైరెక్టర్లు దేవంద్ర, శ్రీధర్, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

రుద్రవరం: ఆటల పోటీల్లో సత్తా చాటాలని ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి క్రీడాకారులకు సూచించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. అనంతరం రుద్రవరం, ఎర్రగుడిన్నె గ్రామాల జట్ల మధ్య క్రికెట్ పోటీలను తిలకించారు. జెడ్పీటీసీ మాధవి, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల సచివాలయాల కన్వీనర్ నాగేష్, నాయకులు కొల్లం పుల్లయ్య, మాధవ, గుండా నరసింహ్మయ్య, దేవగుడి జాకీర్, బైరి శంకర్, నాగముని, కాంతారెడ్డి తదితరులు ఉన్నారు.

శిరివెళ్ల: ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం యర్రగుంట్ల, గోవిందపల్లె, మహదేవపురంలో ప్రారంభమయ్యాయి. గోవిందపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను ఏంపీపీ నాయక్ వసీం ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఇందూరి ప్రతాపరెడ్డి, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ హఫీజ్, సర్పంచులు పెద్ది రమణయ్య, అయ్యలూరి సుభహాన్, జింకల నాగన్న, సాలమ్మ, మరియమ్మ, జానకమ్మ, దూదేకుల ఉశేనిబీ, ఉప సర్పంచులు ఇంతియాజ్, ప్రతాపరెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు గాజ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ నర్ల రాజశేఖర్, వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్ఠి, లింగారి రమణారెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విజేతలు ..

మండలంలో మొదటి రోజు మూడు ప్రాంతాల్లో జరిగిన క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. గోవిందపల్లెలో జరిగిన క్రికెట్ పోటీల్లో 4 జట్లు పాల్గొన్నాయి. కోటపాడు, శిరివెళ్ల జట్లు తలపడగా శిరివెళ్ల విజయం సాధించింది. చెన్నూరు, గోవిందపల్లె జట్ల మధ్య పోటీ జరగగా గోవిందపల్లె జట్టు గెలుపొందింది. మహదేవపురం మైదానంలో గండంపాడు, గంగవరం జట్లుగా గంగజట్టు విజయం సాధించింది. బోయలకుంట్ల, మహదేవపురం జట్ల మధ్య జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలో మహదేవపురం జట్టు విజయం సాధించింది. యర్రగుంట్ల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలో యర్రగుంట్ల, గుంప్రమాన్ జట్లు తలపడగా యర్రగుంట్ల గెలిచింది.

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్ర పోటీలు



వాలీబాల్ ఆడుతున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం హోరా హోరీగా ప్రారంభమయ్యాయి. మండలంలోని చాపిరేవుల, అయ్యలూరు మెట్ట ప్రాంతాల్లో నిర్వహించిన వాలీబాల్, క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఎంపీడీఓ సుగుణశ్రీ, కోచ్ ఏపీ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో చాబోలు-పోలూరు జట్లు తలపడగా పోలూరు జట్టు విజయం సాధించింది. రాయమాల్పురం-పెద్దకొట్టాల మధ్య పోటీలో రాయమాల్పురం విజయం సాధించగా, బిల్లలాపురం-భీమవరంలలో భీమవరం, కానాల–1 – పాండురంగాపురంలలో కానాల–1, మిట్నాల – పులిమద్దిలలో మిట్నాల, అయ్యలూరు–కొత్తపల్లెలో అయ్యలూరు జట్టు విజయం సాధించింది. అలాగే వాలీబాల్ పోటీల్లో కానాల–2 – కొత్తపల్లె జట్ల మధ్య జరిగిన పోటీలో కానాల–2 విజయం సాధించింది, కానాల–1 – భీమవరం జట్లలో భీమవరం, రాయమాల్పురం -కానాల–2 జట్లలో కానాల–2, పోలూరు–మిట్నాల జట్ల మధ్య జరిగిన పోటీలో పోలూరు జట్టు విజయం సాధించింది. గెలుపొందిన జట్లకు గురువారం సెమీఫైనల్ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

జగనన్న పాలనకు ప్రజల బ్రహ్మరథం



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(సిటీ): ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి పాలనకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలనసాగిస్తున్నారన్నారు. బుధవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్థానిక నాయకుల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం వార్డులో ఇంటింటికీ తిరిగి పథకాలు, లబ్ధిని ప్రజలకు వివరించారు. అలాగే కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అక్కడు ఉన్న అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని అంటున్న టీడీపీ నాయకులు ఒకసారి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమతో పాటు పర్యటిస్తే ప్రజలు ఏ స్థాయిలో బ్రహ్మరథం పడుతున్నారో, చేసిన అభివృద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, నాయకులు చాణిక్య రాజు, మాణిక్యరాజు, ప్రభుదాసు, కేరవికుమార్, మహేష్, నరసింహులు, రామాంజనేయులు, చిమ్మ రవికుమార్ ,వంశీ ,కౌన్సిలర్స్ కలాం బాషా, మేస చంద్రశేఖర్, దేవనగర్ బాషా, రహమతుల్లా, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, ఆంజనేయులు, వెంకటసుబ్బయ్య గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం..

పట్టణంలోని 41వ వార్డులో రూ. 50లక్షలతో చేసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నంద్యాల పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య, కౌన్సిలర్లు శిల్పా నాగినిరెడ్డి, పున్నా రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఆర్డీటీ సేవలు అభినందనీయం



కృత్రిమ అవయవాలు అమర్చుకున్న దివ్యాంగులతో ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(అర్బన్): నంద్యాల నియోజకవర్గానికి ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సంస్థ అందజేసిన కృత్రిమ అవయవాలను బుధవారం ఎమ్మెల్యే నివాసంలో నంద్యాల పట్టణం, రూరల్ ప్రాంతాల్లోని దివ్యాంగులకు అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దివ్యాంగులు కొందరు కృత్రిమ అవయవాలు కావాలని తన దృష్టికి తీసుకురావడంతో ఆర్డీటీ సంస్థను సంప్రదించగా నిర్వాహకులు స్పందించి పంపిన పరికరాలను దివ్యాంగులకు అందజేశామన్నారు. సంస్థ ఇప్పటికే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు రూ.3.5 కోట్ల సాయం అందించిందని గుర్తు చేశారు. పీవీ నగర్ పేదల ఇళ్ల పునర్నిర్మాణానికి సహకరిస్తామని హామీనిచ్చారన్నారు.



చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న దృశ్యం



కొత్త వడ్లను దంచుతున్న మహిళలు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

నంద్యాల(వ్యవసాయం): వాసవి వనిత ప్రగతి నంద్యాల క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల గార్డెన్స్ ఆవరణలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను అధ్యక్షురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ దినాల్లో నిర్వహించే భోగి మంటల ఏర్పాటు, కొత్త పంటను ఇంటికి తీసుకువచ్చే విధానం, వడ్లు దంచే కార్యక్రమం, ముగ్గుల పోటీలు, పిల్లలతో గాలిపటాల ఎగురవేయించి, చిన్నారులకు భోగి పండ్లతో అభిషేకించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన హైమవతి, రమాదేవి, మోక్షశ్రీలకు బహుమతులు అందజేశారు. వాసవి గ్రూప్ సభ్యులు లక్ష్మి, సుష్మ, నాగరాజు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



మాట్లాడతున్న డీపీఓ మంజులవాణి

నంద్యాల(అర్బన్): గ్రామాలకు మంజూరయ్యే నిధులు, చేపట్టే పనులతో గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని డీపీఓ మంజులవాణి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై స్థానిక వెఎస్సార్ సెంటినరీ హాల్‌లో అధికారులు, సిబ్బందికి నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. వారు మాట్లాడుతూ గ్రామాలకు మంజూరయ్యే నిధులు, పనులపై ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. డీఎల్‌డీఓ మురళీ కళ్యాణీ, డీఎల్‌పీఓ రాంబాబు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

రుద్రవరం: మండలంలోని ఆలమూరులో బుధవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచు పాణ్యం లక్ష్మీదేవి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామంలో ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సమయంలో స్థానికులు సీసీ రోడ్ల సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే జీజీఎంపీ నిధులు రూ.20 లక్షలతో పాటు ఉపాధి నిధులు రూ.10లక్షలు కలిపి రూ.30 లక్షలు కేటాయించారు. వాటితో గ్రామంలో 5 కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులునాగేష్,చంద్ర,శూలం ప్రభాకర్, బాలయ్య, రహీం, నజీర్, బ్రహ్మయ్య, ఈశ్వరయ్య, బాషా, చెన్నయ్య, ఖాదర్‌ఉశేన్, జయరాముడు, అన్సర్‌వలి పాల్గొన్నారు.

వేతన సవరణలో జాప్యం అన్యాయం

నంద్యాల(న్యూటౌన్): ఎల్ఐసీ సిబ్బంది వేతన సవరణలో జాప్యం అన్యాయమని వేతన సవరణ చర్చల తేదీ ప్రకటించాలని ఎల్ఐసీ యూనియన్ సెక్రెటరీ రమేష్ బాబు కోరారు. బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ నెలలో జరగాల్సిన చర్చలను యాజమాన్యం వాయిదా వేసిందని, వేతన సవరణ గడువు ముగిసి ఏడాదిన్నర అయిందన్నారు. నూతన పెన్షన్ స్కీం వర్తించే సిబ్బంది14శాతం యాజమాన్య పీఎఫ్ వాటా చెల్లించాలన్నారు. యాజమాన్య ఏకపక్ష వైఖరిని వ్యతిరేకిస్తున్నామన్నారు. హరిప్రియ, యూనియన్ నాయకులు గురువయ్య, పాండురంగయ్య, రమణ, దేవ, వెంకటరాముడు, రవిశంకర్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరండి

నంద్యాల(న్యూటౌన్): ఈ నెల 19న విజయవాడలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శివకుమార్ బుధవారం తెలిపారు. జనభాగీదారి కార్యక్రమాన్ని బుధవారం నంద్యాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డు నుంచి 10 మంది స్వచ్ఛందంగా విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. 11వ వార్డు కౌన్సిలర్ తమీం, మగ్బుల్, ఎన్‌సీసీ ఆఫీసర్ రవికుమార్, శివ పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు 'నూతన' కానుక



పింఛన్లు పంపిణీ చేస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి

గోస్పాడు: రాష్ట్రంలో వివక్షతకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి చిరునామాగా మారిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం నూతన పింఛన్లను ఎంపీడీఓ అనసూయ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ సొమ్మును విడతల వారీగా పెంచి సీఎం జగనన్న లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారాన్నారు. గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులు పెన్షన్ కోసం పడిగాపులు కాసేవారని, అలాగే పింఛన్ సొమ్ము ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అలాంటి చర్యలకు తావులేదన్నారు. ఠంచన్‌గా 1వతేదీన పింఛన్ సొమ్ము తెల్లవారుజామునే ఇంటికొచ్చి తలుపుతట్టి అందజేస్తున్నారని, చిత్తశుద్ధి ఉండే నాయకుడు ఇలాగే చేస్తాడని చెప్పారు.మండలం ఇప్పటికే 5,703 పింఛన్లు ఉండగా కొత్తగా నెహ్రూనగర్‌కు 6, జూలేపల్లిలో 12, ఎం కృష్ణాపురంలో 3, యాల్లూరు–1 లో 9, యాలూరు–2 లో 19, దీబగుంట్లలో21, ఒంటి వెలగలలో 10, పసరపాడు లో 8, జిల్లెల్లలో 18, గోస్పాడుకు 10.. మొత్తం 130 కొత్త పింఛన్లు వచ్చాయని అధికారులు చెప్రారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ రాష్ట్ర డైరెక్టర్ ముక్కమల్ల ప్రహ్లాద రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శకుంతలమ్మ, ఎంపీపీ ఆర్థర్ సైమన్, ఉప మండలాధ్యక్షులు జనార్దన్ రెడ్డి,రాజు, మాజీ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, తహసీల్దారు విజయశేఖర్ పాల్గొన్నారు .


జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి కొనసాగింపు



లబ్ధిదారుతో మాట్లాడుతున్న గంగుల అవంతిరెడ్డి

ఆళ్లగడ్డ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను మరో సారి ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు గంగుల అవంతిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీరామనగర్, సామేలు వీధుల్లో రాత్రి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతుండటంతో పేద కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపుతున్నాయన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకుడు జనీర్, న్యాయవాది సరిత ఉన్నారు.

పింఛన్ పంపిణీ



పింఛన్ సొమ్ము అందజేస్తున్న శ్రీపతి ప్రసాద్

దొర్నిపాడు: మండలంలో 47 నూతన పింఛన్లు మంజూరు కాగా వాటిలో బుర్రారెడ్డిపల్లె సచివాలయ పరిధిలో అత్యధికంగా 14 పింఛన్లు వచ్చాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సచివాలయ కన్వీనర్ శ్రీప్రతి ప్రసాద్ లబ్ధిదారుడు ఓబులేసుకు వృద్ధాప్య పింఛన్ సొమ్ము అందజేశారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

నంద్యాల(సిటీ): అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్ అమృతరాజ్ అన్నారు. అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయవాడలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నూనెపల్లె ఇంద్రానగర్ ప్రాంతంలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలతో బ్యానర్‌పై సంతకాల సేకరణ చేపట్టారు.

బాధ్యులను శిక్షించాలి

నంద్యాల(న్యూటౌన్): మునిసిపల్ కార్మికుడి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, తెలిపారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అధిక వడ్డీల వల్ల ఉద్యోగి చనిపోవడం బాధాకరమన్నారు.

ఖాళీలు భర్తీ చేయాలి

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రూప్ 1, 2 పోస్టులు, వయోపరిమితి పెంచాలన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

ఆళ్లగడ్డ: మండలంలోని నందింపల్లె గ్రామానికి చెందిన ప్రకాశరావు (53) రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపారు. మంగళవారం పనుల నిమిత్తం ఆళ్లగడ్డ వచ్చి తిరిగి గ్రామానికి వెళ్తుండగా నలగట్ల వద్ద అదుపు తప్పి కిందపడ్డాడు. వెంటనే నంద్యాల వైద్యశాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.